# Union Minister Dr. Jitendra Singh releases India’s Arctic Policy in New Delhi today

March 17, 2022

# భారత ఆర్కిటిక్ విధానాన్ని నేడు న్యూఢిల్లీలో విడుదల చేసిన కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్

మార్చి 17, 2022

**మానవాళికి అతి పెద్ద సవాళ్లయిన వాతావరణ మార్పుల (క్లైమేట్ ఛేంజ్) వంటి వాటిని సమిష్టి కృషితో ఎదుర్కొనే దిశగా భవిష్యత్తు కోసం దేశాన్ని సన్నద్ధం చేసేందుకు భారత ఆర్కిటిక్ విధానం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న డా. జితేంద్ర సింగ్**

**భారత ఆర్కిటిక్ విధానాన్ని అమలు చేయడంలో విద్యావేత్తలు, పరిశోధన వర్గాలు, వ్యాపార మరియు పరిశ్రమ వర్గాలతో సహా పలు వర్గాలు కీలక పాత్ర పోషిస్తారు**

**ఆర్కిటిక్ ప్రాంతంతో భారత్ సంబంధాలు స్థిరమైనవి మరియు బహుముఖమైనవి అలాగే మానవాళి కార్యకలాపాలన్నీ నిలకడైనవిగా, బాధ్యతాయుతమైనవిగా, పారదర్శకమైనవిగా, మరియు అంతర్జాతీయ చట్టాలను గౌరవించే ప్రాతిపదికగా ఉండాలన్నది భారత్ అభిప్రాయం**

కేంద్ర శాస్త్ర, సాంకేతిక సహాయ మంత్రి (స్వతంత్ర హోదా); ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా); పీఎంవో సహాయ మంత్రి (ఎంఓఎస్), సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణు విద్యుత్ మరియు అంతరిక్ష శాఖల సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ నేడు న్యూఢిల్లీలోని ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యాలయంలో ‘భారత్ మరియు ఆర్కిటిక్: నిలకడైన అభివృద్ధి కోసం భాగస్వామ్య నిర్మాణం’ పేరిట రూపొందించిన భారత ఆర్కిటిక్ విధానాన్ని ఆవిష్కరించారు.

భారత ఆర్కిటిక్ విధానం ప్రాధాన్యతను వివరిస్తూ, ఆర్కిటిక్‌కు సంబంధించి వివిధ అంశాలపై పని చేస్తున్న కీలక దేశాల గ్రూప్‌లో చేరే దిశగా

ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ సారథ్యంలోని భారత్ పురోగతి సాధించడం గర్వకారణమని డా. జితేంద్ర సింగ్ తెలిపారు.

ఆర్కిటిక్‌పై అధ్యయనంలో భారత శాస్త్రవేత్తల కృషిని సింగ్ కొనియాడారు. మానవాళికి అతి పెద్ద సవాళ్లయిన వాతావరణ మార్పుల (క్లైమేట్ ఛేంజ్) వంటి వాటిని సమిష్టి కృషితో ఎదుర్కొనే దిశగా భవిష్యత్తు కోసం దేశాన్ని సన్నద్ధం చేసేందుకు భారత ఆర్కిటిక్ విధానం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన చెప్పారు. నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక, సమర్థవంతమైన గవర్నెన్స్ మరియు అంతర్-మంత్రిత్వ శాఖల సాధికారిక ఆర్కిటిక్ పాలసీ గ్రూప్ ప్రమేయం ఉండే సమీక్ష యంత్రాంగం ద్వారా భారత ఆర్కిటిక్ విధానం అమలు చేయబడుతుందని ఆయన తెలిపారు. భారత ఆర్కిటిక్ విధానాన్ని అమలు చేయడంలో విద్యావేత్తలు, పరిశోధన వర్గాలు, వ్యాపార మరియు పారిశ్రామిక వర్గాలు మొదలైన వివిధ వర్గాలు పాలుపంచుకోనున్నట్లు పేర్కొన్నారు.

ఆర్కిటిక్‌తో భారత్ సంబంధాలు దాదాపు శతాబ్ద కాలం క్రితమే, 1920 ఫిబ్రవరిలో పారిస్‌లో 'స్వాల్‌బార్డ్ ఒడంబడిక'పై సంతకాలు చేసినప్పుడు ప్రారంభమయ్యాయని మంత్రి చెప్పారు. నేడు ఆర్కిటిక్ ప్రాంతంలో భారత్ పలు శాస్త్ర అధ్యయనాలు, పరిశోధనలు చేస్తోందని వివరించారు. భారత పరిశోధకులు ఆర్కిటిక్ హిమనీనదాలను వాటి మెటీరియల్ బ్యాలెన్స్‌కు సంబంధించి పరిశీలించి వాటిని హిమాలయ ప్రాంతంలోని హిమనీనదాలతో పోల్చి చూస్తున్నారని ఆయన చెప్పారు. ఆర్కిటిక్ ఓషనోగ్రఫీ, వాతావరణం, కాలుష్యం మరియు మైక్రోబయాలజీ అంశాలకు సంబంధించిన అధ్యయనాల్లో కూడా భారత్ చురుగ్గా పాల్గొంటోందని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌లో పాతిక పైగా సంస్థలు, విశ్వవిద్యాలయాలు ఆర్కిటిక్‌పై అధ్యయనాల్లో పాలుపంచుకుంటున్నాయన్నారు. 2007 నుండి చూస్తే ఆర్కిటిక్ అంశాలపై వందకు పైగా పీర్-రివ్యూ పేపర్లు ప్రచురితమయ్యాయని మంత్రి తెలిపారు. ఆర్కిటిక్ మండలిలో పదమూడు (13) దేశాలు పరిశీలకులుగా ఉన్నాయి. భారత్‌తో పాటు ఫ్రాన్స్, జర్మనీ, ఇటాలియన్ రిపబ్లిక్, జపాన్, నెదర్లాండ్స్, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, పోలాండ్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, స్పెయిన్, స్విట్జర్లాండ్, యునైటెడ్ కింగ్‌డమ్ వీటిలో ఉన్నాయి. 2014 మరియు 2016లో ఆర్కిటిక్ ప్రాంతంలో భారత తొలి మల్టీ-సెన్సార్ మూర్ అబ్జర్వేటరీని కాంగ్స్‌ఫ్యోర్డెన్‌లోనూ మరియు ఉత్తర మూలన వాతావరణ ప్రయోగశాలను నీ అల్‌సండ్‌లోని గ్రువెబాడెట్‌లో

ప్రారంభించారు. 2022 వరకు ఆర్కిటిక్‌కు పదమూడు సాహసయాత్రలను భారత్ విజయవంతంగా నిర్వహించింది.

'భారత్ మరియు ఆర్కిటిక్: నిలకడైన అభివృద్ధి కోసం భాగస్వామ్యాన్ని నిర్మించడం' అనేది ప్రధానంగా ఆరు అంశాల ప్రాతిపదికన రూపొందించిన భారత ఆర్కిటిక్ విధానం: భారత శాస్త్ర పరిశోధన మరియు సహకారాన్ని పటిష్టం చేసుకోవడం, వాతావరణ మరియు పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక మరియు మానవ అభివృద్ధి, రవాణా మరియు కనెక్టివిటీ, గవర్నెన్స్ మరియు అంతర్జాతీయ సహకారం, ఆర్కిటిక్ ప్రాంతంలో జాతీయ సామర్థ్యాల నిర్మాణం ఈ అంశాల్లో ఉన్నాయి. భారత ఆర్కిటిక్ విధానం అమల్లో విద్యావేత్తలు, పరిశోధన వర్గాలు, వ్యాపార మరియు పారిశ్రామిక వర్గాలు మొదలైన వివిధ వర్గాలు పాలుపంచుకోనున్నాయి.

భారత్‌కు ఆర్కిటిక్ కీలకమైనది. ఆర్కిటిక్ ప్రభుత్వాలు, ఆర్కిటిక్ ఆదివాసులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటైన అత్యున్నత స్థాయి అంతర్-ప్రభుత్వాల ఫోరమ్ అయిన ఆర్కిటిక్ మండలిలో పరిశీలకుల హోదా గల పదమూడు దేశాల్లో భారత్ కూడా ఒకటి. ఆర్కిటిక్ ప్రాంతంతో భారత్ స్థిరమైన, బహుముఖ సంబంధాలు కలిగి ఉంది. మానవాళి కార్యకలాపాలన్నీ నిలకడైనవిగా, బాధ్యతాయుతమైనవిగా, పారదర్శకమైనవిగా, మరియు అంతర్జాతీయ చట్టాలను గౌరవించే ప్రాతిపదికగా ఉండాలన్నది భారత్ అభిప్రాయం.

ఈ కింది అజెండాను ప్రోత్సహించాలన్నది భారత ఆర్కిటిక్ విధాన లక్ష్యం –

1. ఆర్కిటిక్ ప్రాంతంలో శాస్త్ర మరియు అన్వేషణ, వాతావరణ మరియు పర్యావరణ పరిరక్షణ, తీరప్రాంత మరియు ఆర్థిక సహకారానికి సంబంధించి దేశ సామర్థ్యాలు, పోటీతత్వాన్ని పటిష్టపరుకోవడం. ప్రభుత్వ మరియు విద్యాపరమైన, పరిశోధన మరియు వ్యాపార సంస్థల్లో అంతర్గతంగా సంస్థాగతమైన మరియు మానవనరులపరమైన సామర్థ్యాలను పటిష్టపరుకోవడం జరుగుతుంది.

2. ఆర్కిటిక్‌లో భారత్ ప్రయోజనాలను సాధించేందుకు అంతర్-మంత్రిత్వ శాఖల సమన్వయం.

3. భారత వాతావరణ, ఆర్థిక, ఇంధన భద్రతపై ఆర్కిటిక్‌లో వాతావరణ మార్పుల ప్రభావాలను మరింతగా అర్థం చేసుకోగలగడం.

4. ఆర్కిటిక్‌లో మంచు కరిగిపోవడం వల్ల అంతర్జాతీయ షిప్పింగ్ రూట్లు, ఇంధన భద్రత, మరియు ఖనిజ సంపద అన్వేషణకు సంబంధించి భారత ఆర్థిక, సైనిక మరియు వ్యూహాత్మక ప్రయోజనాలపై పడే ప్రభావాలను మరింత మెరుగ్గా విశ్లేషించుకోగలగడం, అంచనా వేయగలగడం, పాలసీపరంగా సమన్వయానికి దోహదపడటం.

5. ధ్రువ ప్రాంతాలు మరియు హిమాలయాల మధ్య సంబంధాలను అధ్యయనం చేయడం.

6. వివిధ ఆర్కిటిక్ వేదికల ద్వారా భారత్ మరియు ఆర్కిటిక్ ప్రాంతంలోని దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించుకోవడం. శాస్త్ర మరియు సంప్రదాయ విజ్ఞాన అనుభవాల నుంచి ప్రయోజనం పొందడం.

7. ఆర్కిటిక్ మండలిలో భారత భాగస్వామ్యాన్ని పెంచుకోవడం అలాగే ఆర్కిటిక్‌లోని సంక్లిష్టమైన గవర్నెన్స్ స్వరూపాలను, సంబంధిత అంతర్జాతీయ చట్టాలు, మరియు ప్రాంతీయంగా భౌగోళిక రాజకీయాల గురించి అవగాహనను మెరుగుపరుచుకోవడం.

భారత ఆర్కిటిక్ విధానాన్ని అమలు చేయడంలో విద్యావేత్తలు, పరిశోధన వర్గాలు, వ్యాపార మరియు పారిశ్రామిక వర్గాలతో పాటు పలు వర్గాలు పాలుపంచుకోవాల్సి ఉంటుంది. ఇది నిర్దిష్ట కాలపరిమితులను నిర్వచిస్తుంది, కార్యకలాపాల ప్రాధాన్యతలను నిర్దేశిస్తుంది మరియు అవసరమైన వనరులను కేటాయిస్తుంది. ఆర్కిటిక్ అధ్యయనంతో పాటు భారత ధ్రువ అధ్యయన ప్రోగ్రామ్‌కు, ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖలో భాగంగా స్వతంత్ర ప్రతిపత్తితో గోవాలో ఉన్న నేషనల్ సెంటర్ ఫర్ పోలార్ అండ్ ఓషన్ రీసెర్చ్ (ఎన్‌సీపీఓఆర్) నోడల్ సంస్థగా ఉంది.

భారత ప్రభుత్వ ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో (https://www.moes.gov.in) భారత ఆర్కిటిక్ విధానం అందుబాటులో ఉంటుంది.

**న్యూఢిల్లీ**
**మార్చి 17, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.